
కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కాలనీల్లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి


పెంచికల్ పేట్ : ఎల్లూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


సిర్పూర్(టీ): ప్రజలకు అభివాదం చేస్తున్న కోనేరు వంశీ

# మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప
- సిర్పూర్(టీలో కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం


కౌటాల: ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కౌటాల, సిర్పూర్(టీ) మండలాలకు చెందిన బీజేపీ బీఎస్పీ కార్యకర్తలు

సిర్పూర్(టీ), నవంబర్ 25 : సిర్పూర్(టీ) ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సిర్పూర్(టీ) బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప ప్రజలను కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిర్పూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారన్నారు. అదేవిధంగా ఎక్కడా లేని విధంగా రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కోనేరు ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీ, కీజర్‌హుస్సేన్, సుహేల్ అహ్మద్, బొమ్మన శ్రీనివాస్, తోట మహేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

కాగజ్‌నగర్, నవంబర్ 25: బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కాలనీల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీల్లో ప్రచారానికి వెళ్లిన ఆమెకు మహిళలు, ప్రజలు పూలమాలతో స్వాగతించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వాలు చేయనంత అభివృద్ధి సీఎం కేసీఆర్ చేశారని పేర్కొన్నారు. వందల కోట్ల నిధులతో నియోజవర్గంలోని ఏడు మండలాలు కాగజ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాయన్నారు. కోనప్పను మూడు సార్లు గెలిపించారని, నాలుగో సారి గెలిపించుకొని మరింత అభివృద్ధి సాధించుకోవాలన్నారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కోనప్పనను గెలిపించాలని కోరారు. ఇక్కడ మాజీ మున్సిపల్ చైర్మన్ విద్యావతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• కోనప్పను మరోసారి ఆశీర్వదించండి**

పెంచికల్ పేట్, నవంబర్ 25 : అభివృద్ధి చేసిన నాయకుడు కోనేరు కోనప్పను మరోసారి ఆశీర్వదించాలని సర్పంచ్ దుర్గం రాజన్న అన్నారు. శనివారం మండలంలోని ఎల్లూరు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఈవీఎం మెషిన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ తాలూకాతో పాటు మన గ్రామం అభివృద్ధి చెందేందుకు బొక్కి వాగు ప్రాజెక్ట్ నిర్మించడంతో వ్యవసాయ అభివృద్ధి జరిగిందని ఈరోజు రెండు పంటలు పండిస్తున్నామంటే ఎమ్మెల్యే కోనప్ప పుణ్యమేనన్నారు. అదేవిధంగా ప్రతి వీధికి సీసీ రోడ్ కోసం నిధులు మంజూరు చేశారని దాదాపు 90 శాతం పూర్తి చేసుకున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు సాజిత్, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహారావు, మాజీ సర్పంచ్ భుజంగరావు నాయకులు ఖలీల్ బెగ్, గొల్ల బాపు, రాచకొండ చుక్కన్న, దయాకర్ గౌడ్, రాజేశ్వర్, ఇలియాస్, శ్రీనివాస్, భుజంగం యువకులు చంద్రకాంత్, మహేశ్, ఎల్లయ్యా, సురేశ్, చిత్తరంజన్, అనిల్ పాల్గొన్నారు.

**• జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

బెజ్జూర్, నవంబర్ 25 : మండల కేంద్రంతో పాటు కుకుడ, పోతెపల్లి, మర్తిడి, బారెగూడ తదితర గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో జరిగిన అభివృద్ధితో పాటు కేసిఆర్ భరోసా పథకాలతో జరుగనున్న అభివృద్ధికి సంబంధించిన మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరిస్తూ నాయకులు గడపగడపకూ ప్రచారం చేశారు. నాడు ఎలాంటి అభివృద్ధి చేయని ప్రతిపక్ష నాయకులు చెప్పే మాయ మాటలు విని మోసపోవద్దని అభివృద్ధి చేసే వారినే ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. సిర్పూర్ ఎమ్మెల్యే గా కోనప్ప కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్‌లో చేరిక**

బెజ్జూర్, నవంబర్ 25 : మండల కేంద్రానికి చెందిన పెద్దల లిలత వార్డుసభ్యురాలు తన భర్త వెంకటితో కలిసి శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే కోనప్ప నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం లలిత మాట్లాడుతూ, బీఆర్ఎస్‌తోనే బెజ్జూర్ లాంటి మారుమూల మండలాల్లో రవాణా సౌకార్యం మెరుగుపడినట్లు తెలిపారు. అదేవిధంగా కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకురూతున్నదన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆమె పేర్కొన్నారు. కోనేరు కోనప్పను ఎమ్మెల్యేగా గెలిపించడానికి తమ వంతు కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పుల్లూరి సతీశ్ కుమార్, నాహెర్ అలీ, జాహిద్ హుస్సేన్, కోండ్ర నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

**• మీలో ఒక్కడిని.. ఆశీర్వదించండి..**

కౌటాల, నవంబర్ 25: నేను ఇన్ని సంవత్సరాలు మీలో ఒక్కడిగా ఉన్నానని మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోరారు. శనివారం మండలంలోని గుడ్లబోరి, వైగాం, తుమ్మిడిహట్టి, గుండాయిపేట, విర్దండి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గుడ్లబోరి గ్రామస్తులు భారీ స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ గతంలో మూడు సార్లు తనను గెలిపించిన ప్రజల కోసం తాను ఎప్పుడు అందుబాటులో ఉన్నానన్నారు. తన హయాంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని మన గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఇప్పటికే చింతలమానెపల్లి మండలం గూడెం వద్ద ప్రాణహిత నదిపై వంతెన నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశానని, అదేవిధంగా మండలంలోని గుండాయిపేట వద్ద వార్ధా నదిపై గుండాయిపేట–నందివర్దన్ గ్రామాలను కలుపుతూ 75 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కూడా మంజూరైనట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ నియోజవర్గంపై అమితమైన ప్రేమానురాగాలను కురిపించారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు మన నియోజకవర్గం నుంచి గిఫ్ట్ ఇవ్వాలని, దానికోసం మీ అందరి సహాయ సహకారాలు తనకు అవసరమని ఎమ్మెల్యే తెలిపారు..


కౌటాల: గుడ్లబోరిలో ఎమ్మెల్యే కోనప్పకు విజయం నీదే అని ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు


కౌటాల: గుడ్లబోరి గ్రామంలో పూలమాల వేసి ప్రచార ర్యాలీకి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


**• పార్టీలో చేరికలు**

కౌటాల, సిర్పూర్(టి) మండలాల బీజేపీ, బీఎస్పీ లకు చెందిన పలువురు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో శనివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కోనప్ప బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, బీఆర్ఎస్‌లోని ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు ఉటుందన్నారు.

**• బీఆర్ఎస్‌కు మద్దతుగా దివ్యాంగుల ప్రచారం..**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పకు మద్దతుగా మండలంలో చైతన్య దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఎండి కయ్యూం శనివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ అమలు చేసిందన్నారు. ఇప్పుడు 4016, ప్రభుత్వం వచ్చిన తరువాత 6016 పెన్షన్ ఇవ్వడం దివ్యాంగులపై సీఎంకు ఉన్న ప్రేమ ఎంత ఉందో అర్థం అవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ అందరి ఓటు కారు గుర్తుకే వేస్తామని, ప్రజలంతా అభివృద్ధి, సంక్షేమ పథకాలు కావాలంటే తప్పకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్యా, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌లు మౌనిష్, రాందాస్, చరణ్‌దాస్, రేణుక, శ్రీనివాస్, ఉపసర్పంచులు తిరుపతి, లహాంచుపటేల్, ఎంపీటీసీలు బొమ్మకంటి మనీశ్, వసంత్ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్‌రావు, చైతన్య దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు గొడిసేల రాజేశ్, శంకర్, పెద్దపల్లి పోచయ్య, ముత్తయ్య, వాసుదేవ్ మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు , నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు..


బారెగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బెజ్జూర్ : బీఆర్ఎస్‌లో చేరిన దంపతులతో ఎమ్మెల్యే కోనప్ప, మండల బీఆర్ఎస్ నాయకులు


కౌటాల: బీఆర్ఎస్ తరుపున ప్రచారం నిర్వహిస్తున్న చైతన్య దివ్యాంగుల సంఘం నాయకులు